Regd. No. H NL 18

12 పేజీలు 75 పైసలు.

1-7-1983 శుక్రవారం

Grams: XEROX
జెరాక్స్
(ఫొటో స్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు.
ప్రాంసరీనోట్లు, బ్లై ప్రింట్లు, ప్లానులు
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసి ఇవ్వబడును.
Rtn. డి. వి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్: 3648

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 26

ధనలక్ష్మి ఏజెన్సీస్
పొగతోట నెల్లూరు
ఫోన్ : 4343
రాశి
సిమెంట్
విశ్వసనీయ విక్రయదారులు

# ఉత్తరాది రాష్ట్రాలపై ఎన్. టి. ఆర్. దాడి!

జాతీయస్థాయిలో ప్రతిపక్షం ఐక్య సంఘటనకు నాయకత్వం వహించి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా పోరాడదానికి ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు అన్ని సన్నాహాలు చేసు కొంటున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రయత్నంలో భాగంగా ముఖ్యమంత్రి త్వరలో

## ★ ★ హైదరాబాదులేఖ ★ ★

దేశవ్యాప్త పర్యటన ప్రారంభించవచ్చునని తెలిసింది. పర్యటనకుముందుగా ముఖ్యమంత్రిని ఉత్తరాదివారికి పరిచయం చేసి ఆయన ఇమేజ్ పెంచేందుకుగాను రామారావు నటించిన జనాదరణ పొందిన సినిమాలను హిందీలో డబ్బింగ్ చేసి విడుదల చేసేందుకు బొంబాయిలో పెద్దఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నా యని తెలిసింది. ఉత్తరాదిన పర్యటించేందుకు రామారావు హిందీభాషనుకూడా నేర్చుకొంటున్నారని విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

జాతీయస్థాయి నాయకత్వానికి ఎగబ్రాకాలనే ఆలోచన ఎన్. టి. ఆర్. కు యిప్పుడు పుట్టిందేమికాదు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన రెండుమూడు నెలల్లోనే ఈ ఆలోచన జనించినట్లు వినికిడి. అందుకోసం ఆయన ఓం ప్రథమం అన్నట్లుగా కాషాయవస్త్రాలు ధరించి తానుసన్యాసిగా మారినట్లు ప్రకటించారు. నిజానికి రామారావు కాషాయ వస్త్రాలు ధరిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఆయనకు కొత్తగా ప్రతిష్ఠ పెరిగిందేమీలేదు. ఏ నిమానటుడుగా ఆయనకుండే పాపులారిటీ యథాతథంగా ఉంది. అందువల్ల భక్తిశ్రద్ధలు ఎక్కువగా వుండే ఉత్తరాదివారిని ఆకట్టుకోడానికి ముఖ్యమంత్రి కాషాయవస్త్రాలు ధరించారని అనుకోవలసివస్తుంది. దీనికితోడుగా అధికారంలోకి వచ్చినప్పటినుంచి కేంద్రాన్ని తీవ్రంగా దుయ్యబడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తాగడానికి మంచినీరు లేకపోయినప్పటికీ ప్రజలకు ఇతరత్రా ఏ చిన్న కష్టం వచ్చినప్పటికీ అందుకు రాష్ట్రం బాధ్యతలేదని, కేంద్రమే అన్ని ఇక్కట్లకు కారణమని విమర్శిస్తున్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన జాతీయస్థాయి ప్రతిపక్షం రహస్య సమావేశంవల్ల ఒరిగిందేమిలేదుకానీ రామారావు వ్యక్తిగత ప్రతిష్ఠ మరింతగా పెరిగింది. ఇదే సందర్భంలో జాతీయ స్థాయి రాజకీయాల్లో ప్రవేశించి శ్రీమతి గాంధీని ఢీ కొనాలని వాళ్ళేయి, బహుగుణవంటి ప్రముఖ ప్రతిపక్షనాయకులు కూడా రామారావుకు సలహా ఇచ్చారని తెలుస్తున్నది. పైగా పెద్దపల్లి, తాడేపల్లిగూడెం ఉపఎన్నికల్లో విజయం సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌లో తనకు తిరుగు లేదని ధుజాపైనల్లగా భావించి, జాతీయ స్థాయికి ఎంతబడి ఎగబ్రాకడానికి రామారావు ఆలోచిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీవర్గాలవారు చెప్పారు.

ఇకపోతే ముఖ్యమంత్రి చేస్తున్న ఈ ఆలోచన పట్ల పార్టీలో ఆయన వ్యతిరేక వర్గం ఇంకా స్పష్టంగా బయటపడకుండా అసంతృప్తిలో రగిలిపోతున్న కాసన సభ్యులసంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యమంత్రి జాతీయస్థాయి రాజకీయాల్లో మునిగిపోతే తాము రాష్ట్రరాజకీయాల్లో తాడోపేడో తేల్చుకోవాలని వీరు తాపత్రయ

—కొరవ 8 పేజీలో

జాతీయస్థాయిలో
ఇందిరాగాంధీతో
ఢీకొనబోతాడట;
అందుకు నాందిగా
ఆయన నటించిన
సినిమాలు
వదుల్తారట!

✱

ఎన్ టి ఆర్ తన
పలుకుబడిని
విపరీతంగా
అంచనా వేసుకుంటే
నష్టపోయేది పార్టీయే!

## ఆహ్వానము

ఫోన్ : 5717, 4104

విజయ స్టీల్సు
(సిమ్లా హోటలు దగ్గర)
సిమెంట్ & స్టీల్ హోల్‌సేల్ వ్యాపారులు
ట్రంకురోడ్డు, నెల్లూరు-524 003

30-6-83 తేది గురువారం ఉదయం
9-00 గం॥ మొదలు 11-00 గం॥ మధ్య
మా నూతన వ్యాపారము ప్రారంభించినాము.
తమరి రాకను ఆకాంక్షించు

యస్. శ్రీధర్ S/o. నారాయణశెట్టి వై. సుధాకర్
వి. రాజ్యలక్ష్మి యస్. వి. రామానయ్య ఎ. రాధాకృష్ణయ్య

అభివాంఛితులు :
ఎ. రామయ్య ఇంజనీరింగ్ కంపెనీ; శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్
వర్క్స్; మురళీ ఏజెన్సీస్, నెల్లూరు; జనతా ట్రేడర్స్, గూడూరు

"చెప్పేది శ్రీరంగనీతులు ..."

# సారాయి వ్యాపారుల విందుకు సారాయి శాఖామాత్యులు హాజరా?

"చెప్పేవి శ్రీరంగ నీతులు....." సామెతను ఈ సందర్భంలో వుదహరించటం అనుచితం కాదనుకుంటాము. తెలుగు దేశం వారు చెప్పే నీతులకు చేసేపనులకు సంబంధమే వుండటంలేదు. గొప్పగా ఆదర్శాలు వల్లిస్తున్నారు; తద్భిన్నంగా ఆచరణలో వ్యవహరిస్తున్నారు. అవినీతి మొదలు అన్నివిషయాలలో అంతే; ముఖ్యమంత్రి రామారావు చెప్పేనీతులు, వల్లించే ఆదర్శాలు ఆయనవరకే అయితే సరేసరి; అవి తన పార్టీవారందరు అనుసరిస్తున్నారని ఆయన బల్లగుద్ది చెప్పేట్లుంటే, వట్టిమోసం అనక తప్పదు.

విందుల విషయమే తీసుకోండి: విందులు, వినోదాలు తనకు తన మంత్రులకు నిషేధం అని పలుసార్లు ప్రకటించాడు రామారావుగారు. 'ఆ ఆదర్శాన్ని తామున్నంతవరకు అనుసరిస్తున్నా'రని ఎవరైనా అడిగితే ఏమి సమాధానం చెప్తారో ఆయన? అనంతవెంకటరెడ్డిగారి విందుకు తమరు ఎందుకు హాజరయ్యారయ్యా అని విజయవాడలో కాబోలు పత్రికావిలేకరులడిగితే, ఏదో చెప్పి సమర్థించుకున్నారు. కాని విందుల పుణ్యకాలంలో మునిగితేలిన మంత్రులను మాత్రం ఆయన సందర్శిస్తున్నాడని విన్నాము. లోగడ స్వర్గీయ ఈలి ఆంజనేయులు మంత్రి అయినతర్వాత ఈగానా బజావాల్లో షాపుల్లో వుండకు ఎన్టీఆర్ హెచ్చరించారని వినబడింది. కాని నెల్లూరుజిల్లావరకు ఆయన అటువంటి హెచ్చరికలు చేయటంలేదని అనిపిస్తుంది; లేదా, చేసివుంటే మంత్రిగారు ఖాతరు చేయటంలేదనే అనుమానించవలసివస్తుంది.

ఎందుకంటే నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు మంత్రిగా నెల్లూరువస్తే,

## జిల్లావార్తలు

మాగుంట సోదరులు కదిలివచ్చి ఎదుగనం దారిగా బ్రహ్మాండంగా జరపు విగేతి మనెల్లూరు వేలసంది! విందుచేశారు మంత్రిగారు 'హోస్టెసు'తో టీకలంపి ఫోటో కూడా తీయించుకున్నారు. విందులకు

కొరవ 6 వ పేజీలో



జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షునిగా ఎన్నికైన ఎం. ధోలేంద్రప్రసాద్

# ఇంతఅబండరగానా జి.ప. సమావేశం?

'ఇందమూలముగ యావన్మందికీ తెలియ జేయుడమేమనగా, 18 తేదీ ఉదయం పదకొండుగంటలకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనమున జరుగు జి.ప. సర్వసభ్య సమావేశమునకు పిలుపులందిన వారందరూ రావచ్చునహో' అంటూ పిలిచినవారి రాకడలు రావటంతో బహుశా జరపవలసినట్టుగా జి.ప. సమావేశానికి వెళ్ళగలిగాము. అంత సందడి మెందుకయ్యాలంటే, జి.ప. సమావేశాలు ప్రతి కిటకీ 'అంటరానివాళ్ళ' టూ వెలివేసింది గత ప్రభుత్వం. ఈ ప్రభుత్వమైనా మమ్మల్ని బొట్టుపెట్టి పిల్చిందిగదా అని సంతోషం. పరేతీరా సంఘసమావేశానికి పోయి సంబరంతమను కమలాగాలంబిన తర్వాత, ఏమి చెప్పదుగురునాథా మాకు సంబరంబంతా అంబరమెక్కిపోయింది.

జి.ప. సమావేశమంటే ఎట్లాఉండాలి? ఎంత హుందాగా ఎంత ఠీవిగ జరగాలి? జిల్లాకు సంబంధించిన సమస్యలన్నిటికీ అది వేదిక కావాలి; జిల్లా మొత్తం అక్కడ ప్రతిబింబించాలి; వివిధ సమస్యలకక్కడ పరిష్కారం జరగాలి; అధికార అనధికారులమధ్య అపూర్వ సమన్వయం చర్చా మండలిగా ఉండాలి. ఒక్క మాటలో చెప్పాలంటే అది జిల్లాస్థాయిలోని అసెంబ్లీ సమావేశం మాదిరి జరగాలి. అట్లా జరిగితే, అదీ జి.ప. సర్వసభ్య సమావేశం.

కానీ ఇదేమిటిది? ఇదీ ఒక సమావేశమా? ఎవరిష్టానికి వాళ్ళు. ఎవరికి తోచింది వాళ్ళు. ఎవరికిష్టమైందివాళ్ళు మాట్లాడుకుంటూ గుసగుసలాడుకుంటూ మనిషిని వ్యక్తులుగా సభలో ఏమి జరుగుతుందీ పట్టించుకోకుండా ఉండే. ఇకదాన్ని జి.ప. సమావేశం అనాల్నంటే?

మంత్రి శ్రీనివాసులురెడ్డిగారు, జి.ప. ఛైర్మన్ బాలచెన్నయ్యగారు, కలెక్టరు సుబ్బారావుగారు వేదికమీద కూచున్నారు. అజెండా ప్రవేశపెట్టారు. అదేమిటో తెలిసేవాడు. ఇంతలో ఎవరోలేచి ఏదో అడుగుతారు. దానికి కలెక్టరో, లేక సంబంధిత అధికారో సమాధానలిస్తారు. లక్ష్యసవారంతా తమ తమ పనుల్లో నిమగ్నులైవుంటారు. బయట జనం గందరగోళం. ఎవరేమి మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థంకాదు.


మాటకుముందు పునుకున్న లేచేది ఉదయగిరి ఎం.ఎల్.ఎ.వెంకయ్యనాయుడు. సమితి నారాయణరెడ్డి. ఒకరు విడిస్తే ఒకరు. వారికే సగం సమయం సరిపోతుంది. మధ్యమధ్య ఎంపిలు పసల పెంచలయ్య, గా; అడపాదడపా కోట చంద్రశేఖర్ రెడ్డి ఇందుకూరుపేట భక్తవత్సలరెడ్డి బుద్ధిపుత్రే బుచ్చి సామంతు; గద్దమని రామచంద్రారెడ్డి. అంతే; లక్ష్యసవారంతా ఎక్కడిదొంగలక్కడే గప్‌చుప్.

సూళ్ళూరుపేట, నాయుడుపేట, గూడూరు, రాపూరు, కోవూరు, వింజమూరు, కావలి, వెంకటగిరి సమితులు మాట్లాడితే ముత్యాలు రాలిపోతాయన్నట్లుంటారు.

వీరంతర్నీ పోషించిగారి, అసలు మూలవిరాట్టయిన మంత్రిగారే మౌనముద్రాంకితులై సభ దీరివుంటే ఎట్లా? జిల్లాకలెక్టరుమీద కాంగ్రెసుపక్షులు ఒంటికాలిమీదలేచారు. పసల పెంచలయ్య అయితే ఉగ్రరూపం దాల్చాడు. తగ్గులు అటుందరగాతన్నాయని కొందరు విమర్శించారు. మధ్యాహ్న భోజనపథకం సర్వంలో నెత్తినపెట్టడం

—కొరవ 7 వ పేజీలో


ఫిలిప్స్ 2 బ్యాండ్ల ట్రాన్సిస్టర్లు PHILIPS




ఫిలిప్స్ సమర్పణ– గత 50 సంవత్సరాలుగా భారతదేశంలో ఇంటింటా విశ్వసిస్తున్న పేరు

— ఆథరైజ్డ్ డీలర్లు: సేల్సు అండ్ సర్వీస్ —

సాయినాథ్ అండ్ కంపెనీ

EST'D : 1939. నెల్లూరు PHONE : 5078

Sree Bhavani Polytechnic (P)

L. C. E., L. M. E. మరియు L. E. E.

( Private Appearance only )

మూడేండ్లలో ఇంజనీరింగు డిప్లొమా పొందండి. చక్కని శిక్షణ ఇవ్వబడును. ప్రాక్టికలు ట్రైనింగు ఏర్పాటు చేయబడినది. కరెస్పాండెన్సు ద్వారా పోస్టలు శిక్షణకూడా కలదు.

Sree Bhavani I. T. I

(Govt. of India Recog. LGBI No. 6 (1,35)81-TC.)

కోర్సులు : 1. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్. 2. ఫిట్టరు, 3. ఎలక్ట్రీషియన్, 4. మెకానిక్ (మోటారు వెహికల్స్). 5. ఎలక్ట్రానిక్స్.

ప్రాక్టికల్ ట్రైనింగు : మా స్వంత వర్కుషాపుల్లోని ఇంపోర్టెడ్ మిషన్లపై ఇవ్వబడును. హాస్టలు వసతి కలదు.

శ్రీ వాణి విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూలు

L.K.G, U.K.G, మరియు 1 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు శిక్షా వసతి కలదు.


శ్రీ భవాని I.T.I. వారి కృషి, విశ్వభారతివారి అనుభవముల మేలు కలయిక.

గమనిక : రంగనాయకులపేట, తూర్పువీధిలోని చక్కని వసతికి మార్చబడినది.

వివరాలకు నేరుగా కాని లేక 60 పై. స్టాంపులుంచిన కవరు ద్వారా కాని సంప్రదించండి.

సెక్రెటరి & కరెస్పాండెంటు
శ్రీ భవాని ఐ. టి. ఐ. కాంపౌండు
రంగనాయకులపేట,
నెల్లూరు-524 001

Phones : I.T.I. 4113 Work Shop 3459



అన్నిస్కూళ్ళు, కాన్వెంట్ల యూనిఫారమ్ వస్త్రములకు (కాటన్ మరియు టెరికాటన్)

రూప్‌సాగర్

కాపువీధి • నెల్లూరు

## కావలిలో మంచినీటికి కటకట!

కాలే మొంతలకు, వీధి పంపులకుగాను లకు విరామం లేకపోవడంచేత కావలి పట్టణంలో ప్రజలకు రక్షిత నీరు దొర్క డమే దుర్లభమౌతున్నది. పాతవూరు, వైకుంఠపురం, జనతాపేట వెంగళరావు నగర్, శర్వాణిమిట్ట కో-ఆపరేటివ్ కాలని, రామమూర్తిపేట వగైరా ప్రాంతాల్లో జనులు కాలువకు ఎంతకోయునారు. అక్కడక్కడ ఉన్న కావు లు కూడా పాడైకపోయి నీరు దొర్కక పిర్యాదు చేస్తున్నారు.

మున్సిపాలిటీవారు కొళాయిలద్వారా నీరు సరఫరాచేసే పద్ధతిపాటు కాని, అగ్రహారం కాని, తుమ్మలపెంట ప్రాంతాల్లో కూడా నీరు అంతుచిక్కడంలేదు, ఇంత స్థలం అందకపోవడంచేత. మరీ మెట్ట ప్రాంతాల్లో నివసించే ప్రజలకు నీళ్ళు దొరకడమే కష్టమౌతున్నది.

దినానికి కొంతకాలంలో గ్యాలన్లు నీళ్ళు సప్లైచేయాల్సిన కొళాయిలు ఇప్పుడు 78 గ్యాలన్లకంటే ఎక్కువ అందివ్వలేక పోతున్నవని కమీషనరు శ్రీ వి. జె. వి. ప్రసాద్ తెలియజేశారు. రైల్వేస్టేషన్ వద్ద వున్న ఆర్.టి.సి. బస్సుస్టాండులో వున్న కొళాయిలు మూగనోము పట్టడం చేత ప్రయాణీకులు త్రాగునీటికై నానా యాతనలు పడుతున్నారు.

---

### జి. ప. సమావేశం

(6 వ పేజీ కొనసా)

మంత్రికాదంటూ, అసలా పథకమే ఈ విద్యాసంవత్సరంలో కొనసాగించలేమంటూ; కొందరు మాట్లాడారు.

వారిలో గ్రామీణ ఉపాధికల్పనా పథకం క్రింద ఉపయోగించిన వివరములను కలెక్టరు కొట్టిపారేసి, సొంతంగా మరేదో చేర్పించారని ఆరోపిస్తూ, సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి నిరసనగా సభనుండి వాకౌట్ చేశారు; ఆయనతోపాటు పార్లమెంటు సభ్యులు పసల పెంచలయ్య. షేక్ గౌస్. జి. ప. సభ్యుడు అబ్దుల్ ఖాదర్ కూడా వాకౌట్ చేశారు. మధ్యాహ్నం 1.30 అప్పుడు.

ఇవి కాక. ఏవేవో చిన్న చిన్న విషయాల- అధికారులకు వెళ్ళి విచారించిన తెలిసేవిషయాలు-మీద చర్చ జరిగింది. ఈ చర్చలు గిర్చలు ఒకవైపు జరుగుతుంటే మరొకవైపు సమితిరాజుల్లపైరవీ కార్యక్రమం ప్రారంభమయింది. ఒక్కొక్కరు వేదికమీదికి రావడం కలెక్టరుతోనో, మంత్రితోనో, జి.ప. చేర్మెన్‌తోనో గుసగుసలాడడం, చీట్లు యివ్వడం పోవడం. కథ కది హరికథా కాలక్షేపం మాదిరి తయారైంది. వచ్చేవాడు రావడం పోయేవాడు పోవడం; విన్నవారు వినడం, వినని వారు వినక పోవడం;

దీన్ని జి.ప. సర్వసభ్య సమావేశం అనదలుచుకుంటే.....ఎందుకులెండి! అందుకే అనిపించింది-ఈ సమావేశానికి ప్రెస్సు వాళ్ళను పిలవక పోవడమే బాగుండు దేమోనని.

---

### అభినందన

రాజకీయ కాలంలోనికి అనుదినమొక సోపానాన్ని అధిరోహిస్తున్న మన

**డోలేంద్రప్రసాద్**

నెల్లూరు జిల్లా గ్రంథాలయ చేర్మెన్‌గా ఎన్నికైన సందర్భంలో నా అభినందనలు


—గూడూరు ఖాజా రామిరెడ్డి

---

# మీ పెరట్లో కల్పవృక్షం నాటాలా?

## మీ వాకిట కామధేనువు నిలపాలా?

కామధేనువు, కల్పవృక్షం తెచ్చివ్వలేమనుకోండి; - టిని మించిన శక్తితో మీ కలలన్నీ పండించగలం, కోర్కెలు తీర్చగలం




# కేవలం10/-రూ॥లసభ్యత్వంతో మీ ఇంటినిస్వర్గం చేసుకోండి

విదేశ విహారం మ్యాన్‌జాగ్ సహకారం

మీ పెట్టుబడి మ్యాన్‌జాగ్ కల్పుబడి

4 నెం॥లలో మీ పెట్టుబడులు రెట్టింపు

NAGA

ఫోన్: 4660

**MAN-JOG** వారి

గృహోపకరణ వస్తువులు, ట్రావెల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు ఏజంట్లు

**హోమ్ నీడ్స్**

పినాకిని సూపర్ మార్కెట్ ట్రంక్ రోడ్ నెల్లూరు 524001.

నెల్లూరులోని ఉద్యోగస్తులకొక దివ్య వరంగా నెలకొల్పుతున్న సంస్థ

## హోం నీడ్స్

1983 జులై 3వ తే॥ సాయంత్రం 6 గంటలకు పినాకినీ సూపర్ మార్కెట్‌లో ప్రారంభమౌతుంది.

ప్రారంభకులు :

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ( మాజీ గవర్నర్ )

అధ్యక్షత :
డాక్టర్ సిహెచ్. బాలచెన్నయ్య
జి. ప. చేర్మన్.

ముఖ్య అతిథి :
నెల్లూరు శ్రీరామమూర్తి యం. యల్. ఏ.

# ఇబ్బందుల్లో బ్రహ్మంగారు!

ఎన్.టి.ఆర్. నిర్మించిన 'పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర' యింకా ఇబ్బందుల్లోనే ఉంది. ఆ చిత్రానికి సెన్సార్ వారు ఏమిటి కత్తిరింపులు వేశారు. ఆ కత్తిరింపులకు కారణమేమిటన్నది వారు వివరించలేదు. సాధారణంగా సెన్సార్ కత్తిరిస్తే, నిర్మాత పేదా విధంగా వాట్ని సవరించుకొని, సర్టిఫికేట్ పొంది, చిత్రం విడుదల చేయగల్గితే చాలనుకుంటారు. అప్పటికే పెట్టిన పెట్టుబడి పెరిగిపోతుంటాయి కాబట్టి, సెన్సార్ గండంగడిచి బయటపడటమే పదివేలని నిర్మాత భావిస్తారు. కానీ రామారావుగారిది ఆ పరిస్థితి కాదు. ఆయన సెన్సార్‌తో పోరాడగలరు; కావలిస్తే తేలేదాకా

## వార్తలు

చిత్రం విడుదలను ఆపిపెట్టగలరు.

అందుచేతనే ఆయన సెన్సార్‌వారి మీద కోర్టుకు వెళ్లారు. కత్తిరింపులకు కారణాలు చెప్పాలని; ఆ హక్కు నిర్మాతకుందని ఆయన వాదించారు. సెన్సార్‌ను శాసించగా ఎదిరించి కోర్టుకెక్కినవారు ఏవరూ లేరు కాబట్టి, సెన్సార్ ఆడిందే ఆట పాడిందే పాటగా సాగిస్తున్నారు. ఐతే యిప్పుడు మద్రాసు హైకోర్టు ఎన్.టి.ఆర్.కు అనుకూలంగా తీర్పు యివ్వడంతో సెన్సార్ గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్టయింది.

ఆనా కోర్టు తీర్పును సకాలంలో సెన్సార్‌బోర్డు అమలుచేయలేదు. అది కోర్టు ధిక్కారనేరంగా ఎన్.టి.ఆర్. మళ్ళీ కోర్టుకు వెళ్లారు.

ఇది జరుగుతుండగానే సెన్సార్ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సవరించింది కొత్త సవరణ ప్రకారం కత్తిరింపులకు కారణాలు చెప్పాల్సివుంటే ఆ హక్కు సెన్సార్‌బోర్డుకుంది. ఈ సవరణ ఎన్.టి.ఆర్. చిత్రాన్ని దృష్టిలో పెట్టుకొని చేసిందేనని చెప్పకపోయినా తెలుస్తూనే వుంది.

మరి ఈ సవరణను కోర్టు ఆమోదిస్తుందా, లేక కొట్టేస్తుందా అన్నది చూడాలి. హైకోర్టు తీర్పును అమలు కానివ్వకుండా కేంద్రం చేసిన ప్రయత్నంతో ఈ సవరణ చేశారన్న నిర్ణయానికి కోర్టు వస్తే, ఎన్.టి.ఆర్. దే విజయం అవుతుంది.

### భాగ్యరాజా డార్లింగ్... డార్లింగ్

'డార్లింగ్.. డార్లింగ్' తమిళచిత్రం తెలుగులోకి వచ్చేశారు. డబ్బింగ్ అనిపించనంత చక్కగా వుంది. మంచి కాలక్షేపం. కథలో బలహీనతలున్నాయి. కాని వాట్ని సునుగుపర్చేంతటి సరదాగా నడుస్తుంది చిత్రం.

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వమేకాక, హీరోగా భాగ్యరాజా. ఏమీలేనట్టి హైలైట్ భాగ్యరాజా నటన. ఎక్కడా కొంత్తకన్పిస్తుందా, అతిఅవుతుందా, చాలా చక్కగా సహజంగా నటించారు. విషాద సన్నివేశాలలో కూడా, ఎంతో నిగ్రహంతో గంభీరంగా నటించారు. సినిమాను ఒక కాలక్షేపంగా, మాయాజాలంగా తయారుచేస్తున్న మన హీరోలు భాగ్యరాజాను చూసి నేర్చుకోవాల్సింది ఎంతో వుంది.

### బాపుచిత్రం

బాపు దర్శకత్వంలో జయకృష్ణ నిర్మించే చిత్రం ... ప్రారంభమైంది.

—కొరవ 11 వ పేజీలో

# ఇది దాసరి శకం!

సినిమాకిది దాసరి శకం.

తెలుగుసినిమా తనపుట్టుపూర్వోత్తరాలను తిరగరాసింది చెప్పలేదుగాని, దాసరి పుట్టాక తిరిగి పుట్టిందని మాత్రం నిస్సంశయంగా చెప్ప వచ్చు. ఈనాడు దాసరి నారాయణరావు అన్నది ఈ పరిశ్రమలో ఒక దర్శకుడి పేరు కాదు; ఒక సంస్థకు మారుపేరు. ఆయనొక వ్యక్తికాదు, ఒక శక్తి.

దర్శకులలో ఎందరో మహానుభావులున్నారు. హెచ్.ఎం.రెడ్డి, బి.ఎన్.రెడ్డి, కె.వి.రెడ్డి, ఎల్.వి.ప్రసాద్, సి. పుల్లయ్య, పి.పుల్లయ్య....ఇంకా ఎందరో ఈ పరిశ్రమలో ఉత్తమ దర్శకులుగా పేరు పొందడంతోపాటు, వ్యక్తిగతంగా గొప్ప గౌరవప్రతిష్ఠలనూ సంపాదించుకున్నారు. తెలుగుసినిమాకు వారు చేసిన సేవలు చిరస్మరణీయం.

వారందరూ ఒక ఎత్తయితే దాసరి నారాయణరావుగారి వ్యక్తిత్వం, అసాధారణ ప్రజ్ఞాపాటవాలు, విశాలదృక్పథం మరొక ఎత్తు. దాసరినారాయణరావు దర్శకుడుగా పరిచయమైనప్పటినుంచీ...

## సినిమా

కాలేదు. 'తాత-మనవడు'తో ఆయన దర్శకుడయ్యారు. అది శతదినోత్సవాలు జరుపుకోవడంతోపాటు, రాష్ట్రప్రభుత్వ బహుమతినికూడా పొందగల్గింది. తొలి చిత్రంతోనే ఆటు ప్రజాదరణను, ఇటు విమర్శకుల ప్రశంసలను అందుకొన్న ఈ కొత్తదర్శకుడిపైపు పరిశ్రమ యావత్తూ ఆశ్చర్యంతోను, ఆశతోనూ కన్నెత్తి చూసింది. అతిమెల్లగా నారాయణరావు ప్రతిభ బంగారమే. ఆయన దర్శకత్వంలో ఒక కొత్తదనం, ఒక కొత్త శిల్పం, కథానిర్వహణలో కొత్తదనం, నటీనటుల ఎన్నికలో కొత్తపద్ధతి.... ఇవన్నీ ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించసాగాయి.

దాంతో దాసరిచిత్రం విడుదలవుతుందంటే జనం ఎగబడటం ప్రారంభమైంది. ఇది తెలుగు సినిమారంగంలో అపూర్వమనే చెప్పాలి. అంతవరకు 'స్టార్ వాల్యూ' అన్నది ఒక్క హీరోలకు మాత్రమే వుండేది. నాగేశ్వరరావు సినిమా అంటే జనం ఎగబడేవారు, ఎన్.టి.ఆర్. చిత్రం అంటే ఎగబడేవాళ్ళు. కానీ ఇప్పుడు నటీనటులెవరన్నది చూడకుండానే, దర్శకుడి పేరుమీదనే చిత్రం హిట్టవడం జనంలో మోజు ఏర్పడటం దాసరినారాయణరావుతోనే ప్రారంభమైంది.

ఈనాడు దాసరినారాయణరావు సినీ పరిశ్రమలో ఒక బలమైనశక్తిగా రూపొందారు. సినిమాకిప్పుడు ఈరంగంలో ఆయన శక్తిగా ... అనాలి. తాను అను

—కొరవ 11 వ పేజీలో


## హీరోగా కోడి!

'ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య' వగైరా విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి, అనతికాలంలోనే అభివృద్ధికి వచ్చిన యువకుడు కోడి రామకృష్ణ నటుడుగాకూడా పరిచయమవుతున్నారు. దిడ్డి శ్రీహరిరావు నిర్మాతగా తయారుకానున్న 'మా ఇంటికి రండి'లో రామకృష్ణ హీరోగా నటిస్తున్నారు. సుహాసిని, గొల్లపూడి మారుతీరావు, సత్యనారాయణకూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు రామకృష్ణ.


# నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాడ్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘ కాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

INL-2470

# పెండ్లిండ్లు

(11పేజి కొరవ)

ంం కుమారుడు బి ఎస్‌సి (టెక్) వట్టభద్రుడు రామచంద్రరావు వివాహం 19 తేది నవాబుపేట అమ్మణమ్మ కల్యాణ నిలయంలో ఆదర పూర్వకంగా జరిగింది.

### వాణి - నరేంద్ర

గూడూరు శ్రీ ఆనపర్తి రామరెడ్డి కుమారుడు నరేంద్రకుమార్‌రెడ్డి; కోట పోలూరు శ్రీ దల్లా కళ్యాణరామరెడ్డి కుమార్తె వాణి కల్యాణం 1 తేది గూడూరు శ్రీ రామ్ థియేటరులో జరిగింది.

### శివ-పార్వతి

దుగరాజపట్నం. శ్రీ అవయసుబ్బారి సుబ్బయ్యనాయుడు కుమారుడు శివప్రసాదరావు, గుంటూరుజిల్లా వెలువారిపాలెం శ్రీ బోయినపల్లి చినకోటయ్య కుమార్తె శివపార్వతి కల్యాణం 18 తేది వధువు యింట జరిగింది.

### పోలీస్ పెళ్లి

1 టౌన్ ఎస్. ఐ. శ్రీ ఎం. శేషయ్య మరదలు మిర్యాసి: పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టరు జయరావు పెళ్ళి జూన్ 18 తేది చీరాలలో జరిగింది.

### ప్రెస్సు పెళ్లి

నెల్లూరు శ్రీ వెంకటేశ్వర ప్రెస్ యజమాని, ఎప్పుడూ సరదాగా నవ్వుతూ పలకరించే మిత్రుడు శ్రీ ఎన్. రాజారావు కుమార్తె శశికళ: మద్రాసు - స్వర్గీయ పునుగోటి వెంగళరాయనాయుడు కుమారుడు ప్రభాకర్ వివాహం 28 తేది వస్త్రవ్యాపారుల సంఘభవనంలో జరిగింది.

### విజయ - రవీంద్ర

హరినారపురం శ్రీ పెనక వెంకటశేషారెడ్డి కుమార్తె విజయ: పొట్టెంపాడు శ్రీ కాంద్ర రామిరెడ్డి కుమారుడు రవీంద్రరెడ్డి వివాహం 18 తేది నెల్లూరు వెంకటేశ్వర సినిమాహాల్లో జరిగింది.

### కుమారి - దేవానంద్

నరసపేట - శ్రీ కొడిదల లక్ష్మయ్య కుమార్తె కుమారి: వరదాయపాలెం శ్రీ పి. వెంకటరామానుజంరెడ్డి కుమారుడు దేవానంద్ వివాహం మే 28 తేది నెల్లూరులో సూరాల దాలతిమ్మయ్య కల్యాణ మందిరంలో జరిగిం .

### చీరాల-చినచెరుకూరు

చీరాల శ్రీ స్వర్ణ రామకోటారెడ్డి సోదరుడు, బికామ్ పట్టభద్రుడు రామకృష్ణారెడ్డి: చినచెరుకూరు స్వర్గీయ కోడూరు అయ్యపరెడ్డి కుమార్తె రాజీ కల్యాణం 23 తేది కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

### శ్రీనివాస రమణులు

నారాయణరెడ్డిపేట శ్రీ కింటాలి తిన చిన్నారెడ్డి కుమారుడు శ్రీనివాసులురెడ్డి: మనుబోలుపాడు శ్రీ చేజర్ల సుబ్బారెడ్డి కుమార్తె రమణమ్మ పెళ్ళి 23 తేది నారాయణరెడ్డిపేటలో జరిగింది.

### నరేంద్ర-సురేఖ

కాకుటూరుదిన్నె - శ్రీ మారం రెడ్డి చంద్రశేఖరరెడ్డి కుమారుడు నరేంద్ర: చిన్నచెరుకూరు శ్రీ వన్నపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమార్తె సురేఖ కల్యాణం 18 తేది టౌన్‌హాల్లో జరిగింది.

### పద్మావతి-సూర్యనారాయణ

నెల్లూరు శ్రీ దొంతు సింకంశేశ్వరరావు సోదరుడు, స్వర్గీయ దొంతు సోమయ్య కుమారుడు సూర్యనారాయణ: ఇనమనమెగు శ్రీ దేరువాసు నారాయణయ్య కుమార్తె పద్మావతి కల్యాణం 18 తేది వేణుగోపాలస్వామి సన్నిధిలో జరిగింది.

### మాధవయ్య కుమారుడు

వనితా సంఘం, వ్యాపార ధురీణతలో, వస్త్రవర్తలో, నాట్యకళలో, 'నెల్లూరు స్పెన్సర్స్' అనదగిన ఎన్నదగినసర్విసర్ వ్యాపారులైన శ్రీ పనుష బేటి మాధవయ్య నాయుడు కుమారుడు విజయకుమార్: గూడూరు శ్రీ టన్న మధుసూదనరావు కుమార్తె విమల వివాహం 2 తేది టవున్‌హాలులో జరిగింది. —

### జనవాణి

( 8వ పేజి కొరవ)

రావచ్చునేమో, కానీ ఈ సర్కారుసారాయి వల్ల ఎన్ని విదుపేద మధ్యతరగతి కుటుం[illegible] సాశనమై పో[illegible] గమనించిం[illegible] ప్ర[illegible] కాంక్షించే ప్రభుత్వం ఈ [illegible] ఆరాట పడటం అర్థంలేదు [illegible] కంటూదా,

మంచిచేయటమే తనలక్ష్యంగా కనే రామారావుగారు ఈ సారాయి కొట్లను వెంటనే మూయించి, ప్రజలి మహమ్మారినుంచికాపాడ వలసినదిగా కోరుతూ పోరాయి అంగళ్ల దారిను సాహసంతో రక్షిస్తారని ఆశిస్తాను,

-సామాన్యుడు



### ●●● ఉత్తరక్రియలు

దేవీ శివావసుర

పూజ్యులు **బోడి రామలింగయ్యగారు**

31-6-83 తేది మంగళవారం ఆకస్మాత్తుగా స్వర్గస్థులైరి.

**వారి కర్మక్రతువులు**

8-7-83 తేది శనివారంనాడు నెల్లూరు రామమూర్తి నగర్‌లో జరుగును. కావున అందరికీ తెలుపడమైనది.

ఇట్లు,
కుటుంబ సభ్యులు,

రమణమ్మ — భార్య
మధాకరరావు — మనుమడు
వెరుకూరు మహదేవయ్య — అల్లుడు
రాజేశ్వరమ్మ — కుమార్తె


## పాత నెల్లూరుజిల్లా

# సినిమా ఎగ్సిబిటర్ల అసోసియేషన్

**14/385 గడ్డంవారివీధి, నెల్లూరు-524 001. ఫోన్: పిపి. 5013**

ఎగ్సిబిటర్ సోదర మహాశయులకు నమస్కారములు,

పాత నెల్లూరుజిల్లాలోని సినీ ఎగ్సిబిటర్లందరూ తమ, తమ కష్టనిష్టూరాలను తెలుసుకొనుటకు వీలుగా 'పాత నెల్లూరు జిల్లా సినిమా ఎగ్సిబిటర్ల అసోసియేషన్' ను యేర్పాటుచేసినాము. ఎగ్సిబిటర్లందరూ ఈ అసోసియేషన్ సభ్యులుగాచేరి సహాయ సహకారములను పొందవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

ప్రెసిడెంట్:
ఎల్. వి. సుబ్బారెడ్డి ప్రశాంతి థియేటర్, సింగరాయకొండ.

వైస్ ప్రెసిడెంట్లు:
సి.హెచ్. వెంకటేశ్వర్లు సుందరమహల్, గూడూరు.
వి. రామచంద్రారెడ్డి శ్రీరాం థియేటర్, కావలి.

సెక్రెటరీ:
సి. చెంచురెడ్డి శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్, ఆత్మకూరు.

జాయింట్ సెక్రెటరీ:
యండి. ఖాదర్‌బాషా రాయల్ థియేటర్, సూళ్ళూరుపేట.

ట్రెజరర్:
జె. క్రిష్ణారెడ్డి సుందర మహల్, వరుగుపాడు.

కార్యవర్గ సభ్యులు:
ఎ. మల్లారెడ్డి రాజకిషోర్, బుచ్చిరెడ్డిపాలెం.
యస్. కోటారెడ్డి వస్తగిరి శ్రీనివాస, గుడ్లూరు.
యస్.కె. సయ్యద్ రసూల్ బిల్‌బస్ థియేటర్, పామూరు.
వి. చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతమహల్ వార్తురాజుపాలెం.
జి. పెంచలరెడ్డి జమున టాకీస్, పొదలకూరు.
వి. వెంకురెడ్డి వాణీ మహల్, గుడవల్లిపాడు.
యం. రాధాక్రిష్ణారెడ్డి లత థియేటర్, కావలి.


Edited, Printed & Published by N. Sree Ramamurthy, at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)